క్లుప్తంగా

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి

మర్రిపూడి: మండలంలోని గార్లపేట జెడ్పీ హైస్కూల్లో బుధవారం పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు సభ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని హెచ్‌ఎం తూగుట్ల భిక్షాలు ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలతో ఆహూతులను అలరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్వర్ణశ్రీ, అమరేశ్వరి, ఉమామహేశ్వరి, ఆదినారాయణ పాల్గొన్నారు.

నేడు కొండపిలో జాబ్‌మేళా

సింగరాయకొండ(మర్రిపూడి): కొండపి మండల కేంద్రంలోని సీతారామ కళ్యాణ మండపం వద్ద గురువారం ఉదయం 9 గంటలకు రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ సంయుక్తంగా నిర్వహిస్తున్న మెగా జాబ్‌మేళాలో మంత్రి సురేష్ పాల్గొంటారు.

సింగరాయకొండలో సిద్ధం సభ సమీక్ష

ఈనెల 10వ తేదీన మేదరమెట్ల సమీపంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాల్గొనే సిద్ధం సభ ఏర్పాట్లపై సింగరాయకొండలోని గంజి కళ్యాణ మండపం వద్ద సాయంత్రం 4 గంటలకు నిర్వహించే నియోజకవర్గ స్థాయి సమీక్ష సమావేశంలో మంత్రి సురేష్ పాల్గొంటారు. నియోజకవర్గంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు పాల్గొనాలని పార్టీ మండల అధ్యక్షుడు సామంతుల రవికుమార్‌రెడ్డి కోరారు.

నేడు శనీశ్వరాలయంలో ప్రత్యేక పూజలు

జరుగుమల్లి: మండల పరిధిలోని నర్సింగోలు గ్రామంలో ప్రత్యేక లింగ రూప శనీశ్వరాలయంలో గురువారం ఉదయం భక్తుల గోత్ర నామాలతో శనీశ్వర హోమం, జపం నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకుడు రామకృష్ణ శాస్త్రి తెలిపారు. మహా శివరాత్రి సందర్భంగా శుక్రవారం ఉదయం 8 గంటల నుంచి రామలింగేశ్వరునికి రుద్రాభిషేకాలు, శనీశ్వరునికి నవ దశ ఘటాలతో మహా రుద్ర తైలాభిషేకం నిర్వహిస్తున్నట్లు వివరించారు. శుక్రవారం సాయంత్రం 7 గంటలకు పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం, 9వ తేదీ శనీశ్వరునికి తైలాభిషేకం, తిల హోమం తిల దానం నిర్వహించనున్నట్లు తెలిపారు.

అంగన్‌వాడీలకు ఆటవిడుపు


వెలిగండ్లలో ఆటల పోటీల్లో పాల్గొన్న అంగన్‌వాడీ కార్యకర్తలు

వెలిగండ్ల; జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అంగన్‌వాడీలకు ఆటవిడుపు దొరికింది. స్థానిక ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో సూపర్‌వైజర్లు జి.కృపావరం, టి.మేరిఉషశ్రీ ఆధ్వర్యంలో బుధవారం అంగన్‌వాడీలకు ఆటల పోటీలు నిర్వహించారు. వివిధ రకాల ఆటల పోటీల్లో అంగన్‌వాడీలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ నెల 8వ తేదీ మహిళా దినోత్సవం రోజున విజేతలకు బహుమతులు అందజేస్తారు.

ఘనంగా మహిళా దినోత్సవం


సీడీపీఓను సన్మానిస్తున్న కార్యకర్తలు, ఆయాలు

కనిగిరి రూరల్: జాతీయ మహిళా దినోత్సవాన్ని బుధవారం కనిగిరిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఐసీడీఎస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సీడీపీఓ సరోజని మాట్లాడుతూ మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలన్నారు. విద్యతోనే మహిళా అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. అనంతరం వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా సీడీపీఓను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సుమతి, మల్లేశ్వరి, పార్వతి, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆయాలు పాల్గొన్నారు.

దాతల సాయం అభినందనీయం

హనుమంతునిపాడు: దాతల సాయం అభినందనీయమని ఎంఈఓ జి.పెద్దిరాజు, వెలిగండ్ల ఎంఈఓ దేవిరెడ్డి రామిరెడ్డి అన్నారు. బుధవారం గ్రామానికి చెందిన కేసరి రామిరెడ్డి కుమారుడు, పాఠశాల పూర్వ విద్యార్థి డాక్టర్ కేసరి వెంకటేశ్వరెడ్డి ఆర్థిక సాయంతో ప్రాథమిక పాఠశాలకు విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో బీరువా అందజేశారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

పొన్నలూరు: విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితే ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని జెడ్పీటీసీ బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. స్థానిక జెడ్పీ పాఠశాలలో బుధవారం పాఠశాల వార్షికోత్సవం, పదో తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. దాత నేలపాటి బ్రహ్మయ్య, చందు దంపతులు సమకూర్చిన స్టేషనరీని పదో తరగతి విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను అలరించాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్రావు, ముళ్లమూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో
ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు

- దద్దాల మంజు భార్గవి


ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న దద్దాల మంజు భార్గవి

కనిగిరి రూరల్: వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంట్లో సంక్షేమ ఫలాలు అందుతున్నాయని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ అభ్యర్థి దద్దాల నారాయణయాదవ్ సతీమణి దద్దాల మంజు భార్గవి అన్నారు. పట్టణంలోని 18వ వార్డులో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్ పులి శాంతి అధ్వర్యంలో నిర్వహించిన ప్రచారంలో దద్దాల మంజు భార్గవి మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి చేపట్టిన నవరత్నాల పథకాల ద్వారా ప్రతి ఇంట్లో రూ.లక్ష నుంచి రూ.20 లక్షల వరకు లబ్ధి చేకూరిందన్నారు. అన్ని వర్గాల సంక్షేమమే ధ్యేయంగా సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సుపరిపాలన అందిస్తున్నట్లు చెప్పారు. సంక్షేమ లబ్ధిదారులంతా త్వరలో జరగబోయే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేసి దద్దాల నారాయణను ఎమ్మెల్యేగా గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాలని కోరారు. కార్యక్రమంలో చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు పులి శాంతి, ఆర్.మాణిక్యరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ వైఎం సరితా ప్రసాద్‌రెడ్డి, కౌన్సిలర్లు పసుపులేటి దీప, రామనబోయిన ప్రశాంతి, దేవకి సత్యవతి, దేవకి రాజీవ్, చింతం శ్రీను, ఎస్‌కే ఖాజా, దేవరాజ్, షఫీ, నక్కా రామకృష్ణ, బసిరెడ్డి పిచ్చిరెడ్డి, సిరుప గోవర్ధన్‌రెడ్డి, పండ్ల ఖాదర్, పెన్నా ఏడుకొండలు, నాగూర్‌వలి, రెహమాన్, కనమర్లపూడి లక్ష్మీమోహన్, గృహ సారథులు, కన్వీనర్లు పాల్గొన్నారు.

భైరవకోనలో మహాశివరాత్రి ఉత్సవాలకు దద్దాలకు ఆహ్వానం


దద్దాల నారాయణకు ఆహ్వాన పత్రాన్ని అందజేస్తున్న కమిటీ నాయకులు

కనిగిరి రూరల్: ప్రముఖ పర్యాటక కేంద్రం, పుణ్యక్షేత్రం భైరవకోనలో ఈ నెల 8న మహాశివరాత్రి వేడుకలకు హాజరుకావాలని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ దద్దాల నారాయణయాదవ్‌ను భైరవకోన ఆలయ చైర్మన్ సిద్దు రమణారెడ్డి, జెడ్పీటీసీ మేకల శ్రీనివాస యాదవ్ ఆహ్వానించారు. బుధవారం రాత్రి స్థానిక కార్యాలయంలో దద్దాల నారాయణను కలిసి భైరవకోన మహాశివరాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రిక అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో సిద్దు వెంకటరెడ్డి, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, పీసీ పల్లి ఎంపీపీ అత్యాల జఫన్య, ఓకే రెడ్డి, యూత్ మండల అధ్యక్షుడు బొర్రాజు రమణయ్య, బసిరెడ్డి వెంకట సుబ్బారెడ్డి, మిరియం వెంకటేశ్వర్లు, పార్టీ పీసీపల్లి మండల కన్వీనర్ గోపవరపు బొర్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

హనుమంతునిపాడు: హనుమంతునిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మహ్మదాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, పెద్దగొల్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంల అధ్యక్షతన పదో తరగతి విద్యార్థులకు బుధవారం వీడ్కోలు సభలు నిర్వహించారు. విద్యార్థులకు డ్యాన్స్ పోటీలు నిర్వహించారు. హెచ్‌ఎంపాడులో ఎంఇఓలు జి.పెద్దిరాజు, ఎస్.రమణయ్య పాల్గొని మాట్లాడారు. పాఠశాల ఎస్‌ఎంసీ చైర్మన్ ఎలిక తిరుపతయ్య, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రారంభమైన శివరాత్రి ఉత్సవాలు

పీసీ పల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడులో శ్రీ మల్లేశ్వరస్వామి దేవస్థానంలో రెండు రోజుల నుంచి శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. శుక్రవారం శివరాత్రిని పురస్కరించుకుని స్వామివారికి క్షీరాభిషేకం, భస్మాభిషేకం, గణపతి పూజ, మండపారాధన వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు పలుకూరి సుబ్బారావు తెలిపారు. స్వామివారి ఉత్సవాలలో భాగంగా సాయంత్రం సాంస్కృతిక కార్యక్రమాలు కూడా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆయా కార్యక్రమాల్లో పనిచేసేందుకు ఉత్సాహంగా ఉండే వలంటీర్లను ఆహ్వానిస్తున్నట్లు ఆయన తెలిపారు.

వైఎస్సార్ సీపీకి మద్దతు పలకాలి

- దద్దాల నారాయణను మంచి మెజార్టీతో గెలిపించాలి


కుందురు నారాయణరెడ్డితో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

హనుమంతునిపాడు: వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణయాదవ్‌ను అధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని వైఎస్సార్ సీపీ మండల నాయకులు తిమ్మారెడ్డిపల్లి పంచాయతీలో బుధవారం ప్రచారం నిర్వహించారు. గ్రామంలో గతంలో వైస్ ఎంపీపీగా పనిచేసిన సీనియర్ నాయకుడు కుందురు నారాయణరెడ్డి, ముక్కు కృష్ణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి తదితరులను కలిసి వైఎస్సార్ సీపీకి మద్దతుగా ఉండాలని కోరారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో ఇంటింటి ప్రచారం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు భవనం కృష్ణారెడ్డి, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు సానికొమ్ము మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ తానిగుండాల తిరుపతిరెడ్డి, జి.ఆదినారాయణరెడ్డి, దేవిరెడ్డి వెంకటస్వామిరెడ్డి, ఓ.నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పొగాకు వేలం ప్రక్రియ ప్రారంభం


టంగుటూరులో పొగాకు వేలాన్ని పరిశీలిస్తున్న బోర్డు అధికారులు

టంగుటూరు: స్థానిక వేలం కేంద్రంలో పొగాకు కొనుగోళ్లను బుధవారం ప్రారంభించినట్లు నిర్వహణాధికారి శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మొదటి రోజున దావగూడూరు, చింతలపాలెం గ్రామాలకు చెందిన రైతుల నుంచి 18 పొగాకు బేళ్లను రైతులు వేలానికి తీసుకొచ్చారు. గరిష్ట ధర రూ.230 పలికింది. ముఖ్య అతిథులుగా ప్రొడక్షన్ మేనేజర్ కృష్ణశ్రీ, వేలం నిర్వహణాధికారి రామాంజనేయులు,, ఎస్జీఓ సిద్ధరాజు, రైతు నాయకులు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

మెరుగైన విద్యాబోధనతోనే సత్ఫలితాలు

- డిప్యూటీ డీఈఓ చంద్రమౌళీశ్వర్


విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షిస్తున్న డిప్యూటీ డీఈవో చంద్రమౌళీశ్వర్

సీఎస్ పురం (పామూరు): ఉపాధ్యాయులు మెరుగైన విద్యాబోధన చేయడం ద్వారానే విద్యార్థుల నుంచి సత్ఫలితాలు రాబట్టడానికి వీలవుతుందని డిప్యూటీ డీఈఓ ఎ.చంద్రమౌళీశ్వర్ అన్నారు. మండలంలోని డీజీ పేట, అంబవరం జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలను, కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలను బుధవారం ఎంఈవో రాజాల కొండారెడ్డితో కలిసి క్షేత్రస్థాయిలో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న 10వ తరగతి పరీక్షలకు విద్యార్థులను పూర్తిస్థాయిలో సమాయత్తం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. విద్యారంగంలో డిజిటల్ విప్లవం పెద్దఎత్తున అమలవుతోందని, విద్యార్థులకు బైజ్యూస్ ట్యాబులు, ఐఎఫ్‌పీ ప్యానళ్లు, టోఫెల్ శిక్షణ వంటి అంశాల్లో పూర్తిస్థాయి అవగాహన కల్పించాలని ఉపాధ్యాయులకు సూచించారు. 10వ తరగతి పరీక్షల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెప్పారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థుల కోసం పూర్తిస్థాయిలో ఫర్నిచర్, విద్యుత్, తాగునీరు, వైద్యసదుపాయాలు పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అంబవరం, కొత్తపల్లి పాఠశాలలో విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. ఆంగ్లం, గణితం, టోఫెల్ అంశాల్లో విద్యార్థులను చక్కగా తీర్చిదిద్దిన ఉపాధ్యాయురాలు సన్మాసుల్తానాను, పిల్లిపల్లి ఉపాధ్యాయురాలు స్రవంతిని అభినందించి సన్మానించారు. కార్యక్రమంలో ఎంఈవో రాజాల కొండారెడ్డి, సీఎస్ పురం జెడ్పీహెచ్‌ఎస్ హెచ్‌ఎం ఖాదరున్నీసాబేగం పాల్గొన్నారు.

విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ


విద్యా సామగ్రితో విద్యార్థులు

పీసీ పల్లి: మండల పరిధిలోని పెదయిర్లపాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యనభ్యసిస్తున్న 10వ తరగతి విద్యార్థులకు స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షుడు నాయబ్ రసూల్, సభ్యుడు గోదా వెంకటేశ్వర్లు బుధవారం విద్యా సామగ్రి అందజేశారు. అనంతరం స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షుడు, సభ్యులను ఘనంగా సన్మానించారు. ఎంఈఓ ఆర్.శ్రీనివాసులు, సంజీవ్, సర్పంచ్ పోలం లక్ష్మీదేవి, విద్యాకమిటీ చైర్మన్ సూరా మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

అధికారులు బాధ్యతగా విధులు నిర్వర్తించాలి

- ఎంపీపీ గాయం సావిత్రి


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ గాయం సావిత్రి

హనుమంతునిపాడు: ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందేవిధంగా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఎంపీపీ గాయం సావిత్రి అన్నారు. బుధవారం ఎంపీపీ అధ్యక్షతన మండల పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె అన్ని శాఖల అధికారులతో సమస్యలపై చర్చించారు. అనంతరం ఎంపీపీ మాట్లాడుతూ రైతులకు విద్యుత్ సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. త్వరితగతిన సచివాలయాలు, ఆర్‌బీకేలు, హెల్త్ సెంటర్లు పూర్తిచేయించాలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందించాలన్నారు. మండలాన్ని అభివృద్ధి బాటలో నడిపించాలన్నారు. ప్రజల సమస్యలపై అధికారులు స్పందించి పనిచేయాలన్నారు. వేసవిలో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. ప్రజాప్రతినిధులు ఉడుముల వెంకటసుబ్బయ్య, తానిగుండాల తిరుపతిరెడ్డి, సర్పంచ్‌లు మధుసూదన్‌రెడ్డి రోడ్లపై ఆర్‌అండ్‌బీ అధికారులను నిలదీశారు. సచివాలయాలు, హెల్త్ సెంటర్లు, రైతు భరోసా కేంద్రాల పనులు అధ్వానంగా చేశారని ఎంపీటీసీ వెంకటసుబ్బారెడ్డి, సర్పంచ్ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీ తిరుపతిరెడ్డి అధికారులను నిలదీశారు. ప్రజల సమస్యలు తెలుసుకుని పరిష్కారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గాయం సావిత్రి, ఎంపీడీఓ కె.లలిత, ఏఓ కృష్ణారావు, వైస్ ఎంపీపీ కొదమల బెంజిమేన్, వైస్ ఎంపీపీ రుద్రపాటి శోభ, మండల కేంద్ర సర్పంచ్ కత్తి రాజారావు, కనిగిరి మార్కెట్ యార్డు చైర్మన్ సాల్మన్‌రాజు, సర్పంచ్ సంఘ అధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఏకశిలా విగ్రహ మండపంపై కలశ ప్రతిష్ఠ


నారాయణస్వామి ఏకశిలా విగ్రహం వద్ద కలశ పూజ చేస్తున్న అర్చకులు

సీఎస్ పురం (పామూరు): మండలంలోని మిట్టపాలెం నారాయణస్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన మండపంలో ఇటీవల శ్రీనారాయణస్వామి ఏకశిలా విగ్రహం ఏర్పాటు చేశారు. బుధవారం ఏకశిలా విగ్రహ మండపంపై అర్చకులు పప్పు శ్రీకాంత్ వేదమంత్రాలలో కలశ స్థాపన చేశారు. ముందుగా కలశానికి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం స్వామివారి ఏకశిలా విగ్రహం వద్ద శాస్త్రోక్తంగా పూజలు చేసి పంచహారతులు ఇచ్చారు. ఆలయ శిఖరంపై ప్రతిష్ఠించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు, ఆలయ మాజీ చైర్మన్ దుగ్గిరెడ్డి జయరెడ్డి, ముడుమాల నారాయణరెడ్డి, కొమ్మినేని వెంకట్రావు, భక్తులు పాల్గొన్నారు.

పేద విద్యార్థులకు ప్రభుత్వ పాఠశాలలు వరం


జీహెచ్‌ఎస్ వార్షికోత్సవంలో బహుమతులు అందజేస్తున్న డిప్యూటీ డీఈవో, హెచ్‌ఎం

పామూరు: ప్రభుత్వ పాఠశాలలు పేద విద్యార్థులకు వరం లాంటివని, విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ఆ లక్ష్యాల సాధన దిశగా చదివి రానున్న 10వ తరగతి వార్షిక పరీక్షల్లో నూరు శాతం ఫలితాలు సాధించాలని డిప్యూటీ డీఈఓ ఎ.చంద్రమౌళీశ్వర్ అన్నారు. మండలంలోని బొట్లగూడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వార్షికోత్సవం, 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమాన్ని బుధవారం పాఠశాల హెచ్‌ఎం సీహెచ్ బాలకృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా డిప్యూటీ డీఈఓ ఎ.చంద్రమౌళీశ్వర్ పాల్గొని మాట్లాడగా, విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. వివిధ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పది పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానం సాధించిన విద్యార్థులకు ఎంపీటీసీ రూ.10 వేలు ప్రోత్సాహక బహుమతి ప్రకటించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సీహెచ్ బాలకృష్ణ, ఎంపీటీసీ పోలినేని శ్రీనివాసులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి బొకే ఇస్తున్న ఏపీ రెడ్డి కార్పొరేషన్ చైర్మన్ చింతలచెరువు సత్యన్నారాయణరెడ్డి, పీడీసీసీబీ మాజీ చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య

సంగమేశ్వర ఆలయంలో
మహాశివరాత్రి ఉత్సవాలు ప్రారంభం


అభిషేకానంతరం విశిష్ట అలంకరణలో సంగమేశ్వరస్వామి లింగమూర్తి


విశిష్ట అలంకరణలో పార్వతీ అమ్మవారు

సీఎస్ పురం (పామూరు): మండలంలోని పెదరాజుపాలెం, పామూరుపల్లి, నలజనంపాడు గ్రామాల కూడలిలో నిర్మితమైన కూడలి సంగమేశ్వర ఆలయంలో బుధవారం మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు సుసర్ల రామకృష్ణ శర్మ, శ్రీనివాసశర్మ, విళపు హరి ఆలయంలో మొదట గణపతిపూజ, పుణ్యాహవాచనము, ధ్వజారోహణము నిర్వహించారు. అనంతరం శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామికి సహస్రనామార్చన, అష్టోత్తర పూజలు చేశారు. అదేవిధంగా సంగమేశ్వరస్వామికి ఏకరుద్ర అభిషేకం, పార్వతి అమ్మవారికి కుంకుమపూజ, కనకధారస్తోత్రం నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గురువారం విశిష్ట పూజలు, శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా కళ్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

మహా శివరాత్రికి శివాలయాలు ముస్తాబు


జమ్ములపాలెంలో పంచముఖేశ్వర స్వామి

టంగుటూరు: జిల్లాలో ప్రసిద్ధిగాంచిన టంగుటూరు మండలంలోని జమ్ములపాలెం గ్రామంలో 1,116 శివలింగా సహిత పంచముఖేశ్వారాలయం, పసుకుదురు రామలింగేశ్వర స్వామి ఆలయాలు మహాశివరాత్రికి ముస్తాబయాయి. జమ్ములపాలెం పంచముఖేశ్వర ఆలయంలో అర్ధరాత్రి 12:30 గంటలకు మహాలింగోద్భవ పూజ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు.

- పసుకుదురు రామలింగేశ్వర ఆలయంలో నూతనంగా నిర్మించిన గాలి గోపురాన్ని మహాశివరాత్రి పర్వదినాన ప్రారంభించనున్నారు. శివరాత్రి రోజున గణపతి పూజ, రుద్రాభిషేకం, గంగా పర్వత వర్ధని సమేత రామలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, కోలాటం నిర్వహించనున్నారు.

పదోన్నతిపై వెళ్లిన కొండారెడ్డికి సన్మానం


కొండారెడ్డిని సన్మానిస్తున్న ఎంపీపీ సావిత్రి, ఎంపీడీఓ లలిత, తదితరులు

హనుమంతునిపాడు: స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తూ పదోన్నతిపై ఒంగోలు వెళ్లిన గాయం కొండారెడ్డిని ఎంపీపీ గాయం సావిత్రి, ఎంపీడీఓ కె.లలిత, అధికారులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఎంపీడీఓ మాట్లాడుతూ హనుమంతునిపాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో టైపిస్టుగా పనిచేస్తున్న కొండారెడ్డి సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతిపై ఒంగోలు డ్వామా పీడీ కార్యాలయానికి వెళ్లారని తెలిపారు. ఎంపీపీ మాట్లాడుతూ కొండారెడ్డి మండల పరిషత్ కార్యాలయంలో పనిచేసి ప్రజల మన్ననలు పొందారన్నారు. అనంతరం కొండారెడ్డిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరామిరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ యక్కంటి శ్రీనివాసులరెడ్డి, మార్కెట్ యార్డు చైర్మన్ సాల్మన్‌రాజు ఈఓఆర్డీ షేక్ షరీఫ్, వైస్ ఎంపీపీలు కొదమల బెంజి, రుద్రపాటి శోభ, మండల రైతు సంఘ అధ్యక్షుడు శ్యామల సాంబిరెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు వేశపోగు గురుప్రసాదు, సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు ఎస్.మధుసూదన్‌రెడ్డి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, సచివాలయ సిబ్బంది, కార్యదర్శులు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు


వార్డుల్లో పర్యటిస్తున్న చైర్మన్ గఫార్

కనిగిరి రూరల్: పట్టణంలో నీటి ఎద్దడి నివారణకు తక్షణ చర్యలు తీసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 3వ వార్డుల్లో బుధవారం చైర్మన్ అబ్దుల్ గఫార్, కౌన్సిలర్ పెన్నా ఏడుకొండలు పర్యటించారు. ఈ సందర్భంగా చైర్మన్ గఫార్ మాట్లాడుతూ నీటి సమస్య తీవ్రంగా ఉన్న ప్రాంతాల్లో డీప్ బోర్ ద్వారా పైప్‌లైన్ వేసి తక్షణ పరిష్కారంకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ కోటేశ్వరరావు, శానిటరీ సెక్రటరీ రమణారెడ్డి, స్థానిక నాయకులు బాలకృష్ణ, రసూల్ తదితరులు పాల్గొన్నారు.

కన్నుల పండువగా గరుడవాహన సేవ

సీఎస్ పురం (పామూరు): ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం నారాయణస్వామి 66వ సప్తాహ్నిక, మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో భాగంగా 5వ రోజు బుధవారం నారాయణస్వామి, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీవిష్ణుమూర్తి ఉత్సవమూర్తుల గరుడోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. రాత్రికి దీక్షా హోమములు, వేదపారాయణం, శ్రీనారాయణ స్వామి ఉత్సవమూర్తికి పల్లకిసేవ, శ్రీదేవి, భూదేవి సమేత శ్రీమహావిష్ణుమూర్తికి గరుడవాహనంపై మేళతాళాల నడుమ గ్రామోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో దేవస్థాన వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆదినారాయణ, ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు, కొమ్మినేని వెంకట్రావు, ముడుమాల నారాయణరెడ్డి, పలువురు నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి


పొందూరులో ప్రజల సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి ఆదిమూలపు సురేష్

- మంత్రి ఆదిమూలపు సురేష్

టంగుటూరు: సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ హామీ ఇచ్చారు. మండలంలోని పొందూరు గ్రామంలో పల్లె పల్లెకు సురేష్ అన్న సిద్ధం కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి సురేష్‌కు పొదవారిపాలెం నాయకులు ఘన స్వాగతం పలికారు. వైఎస్సార్, అంబేడ్కర్ విగ్రహాలకు మంత్రి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మంత్రి ఎస్సీ కాలనీలోని ఇంటింటికీ తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ, శ్మశానం, ప్రభుత్వ పాఠశాలలో మెరక తోలించడం, విద్యుత్ సమస్యను మంత్రి దృష్టికి తీసుకురాగా, సంబంధిత శాఖల అధికారులతో మంత్రి ఫోన్‌లో మాట్లాడి పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామ నాయకులు తమ సొంత ఖర్చులతో ఉండటానికి గూడు ఏర్పాటు చేశారని, ఫ్లోరింగ్, తలుపులు ఏర్పాటు చేయించాలని కోరగా మంత్రి తన సొంత ఖర్చులతో గురువారం నుంచి పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. పేదల జీవితాల్లో వెలుగులు కలకాలం ఉండాలంటే మళ్లీ జగనన్నను సీఎం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు చింతపల్లి హరిబాబు, ఎంపీపీ పటాపంజుల కోటేశ్వరమ్మ, జెడ్పీటీసీ మన్నం అరుణకుమారి, సూదనగుంట నారాయణరావు, వేజెండ్ల సుబ్బానాయుడు, ఏలూరి వంశీ, పరిటాల చక్రపాణి, మోండ్రు హనుమంతురావు, భీమవరపు అంకయ్య, రాయండ్ల వెంకట నారాయణ ముప్పరాజు వెంకట్రావు, పాటిపండ్ల అశోక్, కర్ల హనుమారెడ్డి తదితరులు పాల్గొన్నారు.